

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి





శనివారం 6 జనవరి 2024

# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి



**– వంద పడకల ఆసుపత్రిని సందర్శించిన మంత్రి**

**వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర**



అందోల్ మేజర్ న్యూస్ : వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలనందించాలని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం జోగిపేటలో వంద పడకల ప్రభుత్వాసుపత్రిని అకస్మికంగా తనిఖీ చేశారు. అసుపత్రిలోని వార్డుల్లో పర్యటించి, పరిసరాలను పరిశీలించారు. అసుపత్రికి ప్రతి రోజు వచ్చే రోగుల సంఖ్య, చికిత్స పొందుతున్న వారి సంఖ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అసుపత్రిలో డయాలసీస్ చేసుకునేందుకు ప్రతి రోజు ఎంత మంది వస్తుంటారని అసుపత్రి సూపరిండెంట్ రమేష్ అడుగగా, రోజు 8 నుంచి 9 మంది వరకు డయాలసీస్ పెషంట్‌లు వస్తారని, 5 డయాలసీస్ మిషన్‌లు ఉన్నాయని వివరించారు. అసుపత్రిలో ఏమైనా సమస్యలుంటే నా దృష్టికి తీసుకురావాలని, వైద్యం కోసం వచ్చే వారికి మాత్రం ఇబ్బందులకు గురిచేయవద్దని సూచించారు. ఆసంపూర్తిగా ఉన్న ఆక్సిజన్ ప్లాంట్ పనులు పూర్తవుతాయని, త్వరలోనే వాడకంలోకి వస్తుందని మంత్రి తెలిపారు. అసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో సరదాగా మాట్లాడుతూ, వారి క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. అసుపత్రిలో వైద్య సేవలు ఏలా ఉన్నాయి? బాగుందా? సదుపాయాలు ఏలా ఉన్నాయంటూ రోగుల నుంచి సమాధానాన్ని రాబట్టారు. వట్‌పల్లి మండలం సాయిపేట్‌కు చెందిన నడిపి వీరయ్య అనే వ్యక్తి అత్మహత్యయత్నం చేసి అసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని వద్దకు వేళ్లి ఆరా తీయగా కూతురు పెండ్లికి అప్పులు అయ్యాయని, కల్యాణ లక్ష్మి కూడా రాలేదని, చేసిన అప్పులను తీర్చలేని పరిస్థితి ఏర్పడడంతో తాను అత్మహత్యకు పాల్పడినట్లు బాధితుడు వీరయ్య తెలుపగా, అత్మహత్యలతో సమస్యలు తీరవని, అండగా నేనున్నాంటూ భరోసానిచ్చారు. అసుపత్రి నుంచి డిశ్చార్జ్ కాగానే ఇంటికి రావాలని, నేను సహయం చేస్తానని హామీనివ్వడంతో ఆ కుటుంబీకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. డీసీహెచ్‌ఎస్ డాక్టర్ సంగారెడ్డి, డాక్టర్‌లు వీణా, నాగలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్‌లు ఎస్.సురేందర్‌గౌడ్, రంగ సురేష్, డాకూరి శంకర్, నాగరాజ్, దుర్గేష్, చందర్, మాజీ ఎంపీటీసీ డీజీ.వెంకటేశం, మాజీ వార్డు మెంబర్ పి.ప్రవీణ్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌గౌడ్, నాయకులు సందీప్‌గౌడ్, యాదగిరి, శ్యామ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## మంత్రి దృష్టికి ఆసుపత్రి సమస్యలు..

జోగిపేట ప్రభుత్వాసుపత్రిలో సమస్యలను అసుపత్రి సూపరిండెంట్ రమేష్ విన్నవించారు. అసుపత్రిలో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ సిస్టమ్, కంపౌండ్ వాల్, సీవిల్ వర్క్, పోస్టుమార్టంకు నూతన గది, ఎక్స్‌రే మిషన్, స్కానింగ్ మిషన్ అవసరమని వివరించారు. అసుపత్రిలో వివిధ విభాగాలకు చెందిన డాక్టర్‌లు, స్టాఫ్ నర్సులు, నర్సులు, ఇతర విభాగాల స్టాఫ్ మొత్తం 115 మంది కేటాయించాల్సి ఉండగా, ప్రస్తుతం 41 మంది వరకు మాత్రమే ఉన్నారని, 10 మంది వరకు సెలవుల్లో ఉన్నారని, వివిధ విభాగాల్లో సుమారుగా 60 వరకు పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకొవాలని మంత్రికి వివరించారు. దీంతో ఆయన స్పందిస్తూ అసుపత్రికి సంబంధించిన సమస్యలపై, కావాల్సిన పరికరాలు, ఉద్యోగాల భర్తీల వివరాలతో కూడిన నివేదికను సిద్దం చేసి ఇవ్వాలని మంత్రి దామోదర్ ఆదేశించారు.

# ప్రజా పాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ

- వంద శాతం కరెక్టుగా చేయాలి
- ఏ ఒక్క దరఖాస్తు మిస్ కావద్దు
- ఆన్లైన్ డాటా ఎంట్రీ బాధ్యతగా, జాగ్రత్తగా చేయాలి..

**: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**






సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లా లో ప్రజా పాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల డాటా ఎంట్రీ.పూర్తి అవగాహనతో ఎలాంటి తప్పులు లేకుండా చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి డేటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజా పాలన దరఖాస్తుల వివరాలను అన్లైన్లో నమోదు చేయడంపై ఎంపీడీవోలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, టీం లీడర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తుల స్వీకరణ తో పాటు డేటా ఎంట్రీ కూడా చాలా ముఖ్యమైనదని, దరఖాస్తులోని వివరాలు ఆన్లైన్ చేసిన తర్వాత ఆ వివరాలతోనే వెరిఫికేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఆ మేరకే అర్హులకు పథకాలు అందిస్తారన్నారు. డేటా ఆన్లన్లో ఎంట్రీ చేయడంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా కరెక్ట్ గా చేయాలన్నారు. డాటా ఎంట్రీ చేయించే బాధ్యత టీం లీడర్ దన్నారు. ప్రాపర్ గా పర్యవేక్షణ చేయాలని, డేటా ఆన్లైన్ నమోదు చేయడంలో సంబంధిత కౌంటర్ ఇన్చార్జి సహకారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. డేటా ఎంట్రీ సంబంధిత ఎంపీడీవో/తాసిల్దార్/మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలో మాత్రమే చేయించాలని, అదేవిధంగా పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. ఎవరైనా డేటా ఎంట్రీ ఆపరేటర్లు తప్పులు చేసినట్లయితే వెంటనే మార్చాలని సూచించారు. చివరి నిమిషంలో తొందరపడకుండా ప్రణాళికతో సజావుగా పూర్తి చేయాలని తెలిపారు. డాటా ఎంట్రీ కి సంబంధించి సంబంధిత ఎంపీడీవో /తహసిల్దార్/ మున్సిపల్ కమిషనర్ /టీం లీడర్ పూర్తి బాధ్యత వహించాలన్నారు.మండలం, మున్సిపాలిటీలలో ఉన్న ఆపరేటర్ల సేవలను వినియోగించుకోవాలని, ఇంకా అవసరం ఉన్నట్లయితే ప్రైవేట్ ఆపరేటర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

వివరాలు 5లో

## పేద బడుగు బలహీనవర్గాల అభివృద్ధి

## కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..

**: నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి.**



వివరాలు 5లో




# 64 లక్షలు విలువ చేసే ఐ ఫోన్లు స్వాధీనం

**సొత్తును రికవర్ చేసిన అబిడ్స్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు, ఇతర పోలీసుల బృందాన్ని అభినందించిన డిసిపి వివరాలను వెల్లడించిన సెంట్రల్ జోన్ డీసీపీ శరత్ చంద్ర పవార్ .**




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఐ ఫోన్ లు కొనుగోలు చేసి , డబ్బులు చెల్లించకుండా మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని అబిడ్స్ పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుండి 64 లక్షలు విలువ చేసే 102 ఐ ఫోన్ లు సీజ్ చేశారు. శుక్రవారం అబిడ్స్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోసెంట్రల్ జోన్ డీసీపీ శరత్ చంద్ర పవార్... ఏసీపి చంద్రశేఖర్ రావు, ఇన్స్పెక్టర్ టి. నరసింహారాజు లతో కలిసి నిందితుల వివరాలను వెల్లడించారు..... అబిడ్స్ జగదీష్ మార్కెట్ లో మొబైల్ షాప్ నడువుతున్న అబ్దుల్లా విరాని గత ఏడాది నవంబర్ 29 న గుజరాత్ కు చెందిన విజయ్ కుమార్ , నిరావ్ రాజ్ నుండి హోల్ సేల్ గా ఐ ఫోన్ లు కావాలని కోరారు వారి మాటలు నమ్మిన అబ్దుల్లా విరాని 107 ఐ ఫోన్ లను వారు చెప్పిన అడ్రెస్ కు కొరియర్ ద్వారా పంపించాడు.ఫోన్స్ అందగానే అమౌంట్ ను అకౌంట్ కు ట్రాన్స్ ఫర్ చేస్తామని నమ్మబలికారు.అయితే మొబైల్ ఫోన్ లు రిసీవ్ చేసుకున్న నిందితులు విజయ్ , నిరావ్ రాజ్ లు డబ్బులు చెల్లించకుండా మోసానికి పాల్పడ్డారు.దీనితో అబ్దుల్లా అబిడ్స్ పోలీసులకు డిసెంబర్ 8న ఫిర్యాదు చేశాడు.అతని ఫిర్యాదు తో కేసు నమోదు చేసి అబిడ్స్ పోలీసులు. ఎస్సై సుధాకర్, కానిస్టేబుల్స్ ఈ . ఎలిసా, ఎం . రవి కుమార్ యాదవ్ ల తో బృాఎందాన్ని ఏర్పాటు చేసి గుజరాత్ కు పంపించి , 2 నిరావ్ రాజ్ ను అదుపు లోకి అక్కడ కోర్టులో హాజరు పరిచి హైదరాబాద్ తీసు కొచ్చారు. అనంతరం అతని విచారిం చగా అతని వద్ద నుండి 102 ఐ ఫోన్ లను స్వాధీనం చేసుకొని సీజ్ చేశామని తెలిపారు మరో నిందితుడు ఏ 1.విజయ్ కుమార్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.

# జాఫర్‌గూడలో పునర్నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

హైదరాబాద్ మేజర్ న్యూస్ : – పునర్నిర్మించిన హైదరాబాద్ జాఫర్గూడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో నటి, నిర్మాత లక్ష్మీ మంచు టీచ్ ఫర్ చేంజ్ సంస్థ, పెగాసిస్టమ్స్ ఇండియా ఇంటర్నేషనల్ కార్పొరేట్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ టీచ్ ఫర్ చేంజ్ వ్యవస్థాపకురాలు లక్ష్మి మంచు మాట్లాడుతూ, టీచ్ ఫర్ చేంజ్తో ఇంత ఉన్నతమైన మిషన్ను ప్రారంభించినందుకు పెగాసిస్టమ్స్ ఇండియాకు నేను కృాఎతజ్ఞతలను తెలుపుతున్నాను. జాఫర్గూడలో మీరు చూసినది చాలా సుదీర్ఘ ప్రయాణానికి ప్రారంభం మాత్రమే. అవసరంలో ఉన్న ప్రతి విద్యార్థికి మార్పు తీసుకురావడానికి మేము కట్టుబడి ఉన్నాము, పెగాసిస్టమ్స్ వంటి భాగస్వాముల సహకారం ఆ లక్ష్యం చేరుకోగలమనే భరోసానిస్తుంది అని అన్నారు ప్రారంభోత్సవ వేడుక కేవలం మౌలిక వసతుల అభివృాఎద్ధి వేడుకగా కాకుండా, టీచ్ ఫర్ చేంజ్, పెగాసిస్టమ్స్ మరియు స్థానిక విద్యా అధికారుల సహకార ప్రయత్నాలకు నిదర్శనం. ఈ సమిష్టి కృాఎషి విద్యలో సానుకూల మార్పును తీసుకురావడంలో భాగస్వామ్య శక్తిని ప్రదర్శిస్తుంది, ఇది వేలాది మంది




విద్యార్థుల జీవితాలపై శాశ్వత ప్రభావాన్ని చూవుతుందిఅని అన్నారు ఈ కార్యక్రమానికి. పెగాసిస్టమ్స్ లా, లీడ్ కౌన్సెల్ ధరణి కోట సుయోధన్ మరియు హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి దేవి తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు







దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ దుండిగల్ లో శుక్రవారం వీర మల్లు కుమ్మరి సంఘం అధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మిద్దె మైసమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాప మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణలు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంతేకాక దైవారాధనతో మానసిక ప్రశాంతత చేకూరడమే కాక చేపట్టిన పనుల్లో విజయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ యాదవ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, కౌన్సిలర్లు జక్కుల క్రిష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, ఆనంద్ కుమార్, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి క్రిష్ణ, ఎక్స్ యంపిటిసి బండారి మహేష్, సీనియర్ నాయకులు మైసిగారి వెంకటేష్, గోపాల్ రెడ్డి,ఆనంద్, శ్రీనివాస్ గౌడ్, కొమురయ్య యాదవ్, విష్ణు యాదవ్, మరియు స్థానిక నాయకులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో జింఖానా మైదానంలో యెట్టం సదానంద్ క్రికెట్ పోటీలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యెట్టం సదానంద్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జింఖానా మైదానంలో కొనసాగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం జరిటిన పోటీల్లో ఐ.జి.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ జట్టుపై జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ జట్టు, ఆర్. అండ్ బి. జట్టుపై డిస్ట్రిక్ట్ ఏద్యుకేషన్ ఆఫీస్ జట్టు, ఈ.ఎస్.ఐ. జట్టుపై ఆర్టీఏ జట్టు,ఐ.టి.ఐ.పై జలమండలి జట్టు,డెంటల్ కళా శాల జట్టుపై స్టేట్ లైబ్రరీ జట్టు ,డిగ్రీ కళాశాల,పబ్లిక్ గార్డెన్స్ జట్టుపై వక్ఫ్ బోర్డు జట్టు విజయం సాధించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్‌కు మార్, సభ్యులు ఖాలీద్ అహ్మద్,వైదిక్,శ్రీధర్ నాయుడు,ముఖీం ఖురేషి, మహ్మద్ వహీద్ తోపాటు కేసరి హనుమాన్,బి. మహేందర్‌లు ఆటల పోటీలు నిర్వహించారు.



మల్లాపూర్ శ్రీకరి మహసన హై స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల విద్యార్థుల ఆర్గనైజింగ్ లో జరిగిన మల్టిఫెసిటెడ్ ఎక్స్బిషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఎక్స్బిషన్ వల్ల విద్యార్థుల్లో వున్న టాలెంట్ నీ గుర్తించడమే కాకుండా వారి అభివృాఎద్ధికి ఎంతో దోహద పడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ సాయి బాబా, పాఠశాల ప్రిన్సిపల్ మల శనోయ్ పర్కాల్, బోర్డు సభ్యులు సుచిత్ర రేఖ, పద్మజ రేఖ, లక్ష్మీనారాయణ, జె ఆర్ కె శర్మ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ డిగ్రీ పరీక్ష ఫీజు చెల్లించండి



హయత్ నగర్ మేజర్ న్యూస్: డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ద్వితీయ సంవత్సరం 3వ సెమిస్టర్, తృాఎతీయ సంవత్సరం చదువుతున్న 5వ సెమిస్టర్ విద్యార్థులు ఆన్లైన్లో పరీక్ష ఫీజు హయత్ నగర్ కళాశాల కో–ఆర్డినేటర్ ఈ.శంకర్ తెలిపారు. ఫీజు చెల్లించడానికి ఈ నెల 17వ ఆఖరు అని, రూ.500 అపరాధ రుసుంతో జనవరి 23 వరకు ఉందని వివరించారు. మూడో సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 16 నుండి ఫిబ్రవరి 22 వరకు, ఐదో సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 26 నుండి మార్చి 2వ తేదీ వరకు నిర్వహించినట్లు కోఆర్డినేటర్ పేర్కొన్నారు.



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను 420 పథకాలంటూ పార్టీని కించపరిచేవిధంగా వ్యాఖ్యలు చేసిన బి.ఆర్.ఎస్. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్.కు వ్యతిరేకంగా శుక్రవారం అత్తాపూర్ రింగ్‌రోడ్డువద్ద కార్వాన్ నియోజకవర్గంకు చెందిన ఏ బ్లాకు అధ్యక్షులు కురకుల కృష్ణ, బి బ్లాకు అధ్యక్షులు చంటిబాబు,జిహెచ్‌సిసి ప్రధాన కార్యదర్శి ఎం.రఘుపాల్ రెడ్డి,కార్యదర్శి అబ్దుల్ హమీద్,గిరి,కార్వాన్ డివిజన్ అధ్యక్షులు రాంకుమార్,జియాగూడ డివిజన్ ఏస్సీ సెల్ అధ్యక్షులు గజ్రే కిషన్,గోవర్ధన్‌రెడ్డి,హబీబ్,శివ్‌లాల్‌లుకల్సి కె.టి..ఆర్. దిష్టిబొమ్మను దగ్ధంచేసి, బి.ఆర్.ఎస్. పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# అపోలో హాస్పిటల్స్ సరికొత్త రికార్డ్

## దేశంలోనే మొదటిసారి 2500 కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసి మరో మైలురాయిని సాధించిన అపోలో..హియర్ మీ రోర్




హైదరాబాద్ మేజర్ న్యూస్ ప్రతినిధి: అపోలో హాస్పిటల్స్ దేశంలోనే మొదటిసారి ఒకే ఆసుపత్రి లో 2500 కాక్లియర్ఇంప్లాంట్ సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసి మరో అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. వినికిడి లోపంతో బాధపడుతున్న 9 నెలల శిశువు నుంచి 87 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి వరకు విజయవంతంగా కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు నిర్వహించి వారి జీవితాలలో వెలుగులు నింపింది. దక్షిణ భారతదేశంలో మొదటిసారిగా డాక్టర్ ఈ.సి. వినయ కుమార్ నేతృత్వంలో 1994లో హైదరాబాద్ లో అపోలో కాక్లియర్ ఇంప్లాంట్ ప్రోగ్రామ్ స్థాపించారు. అప్పటి నుంచి నిపుణులైన వైద్యుల బృందం అత్యాధునిక సాంకేతికతతో రోగికి సురక్షితమైన,నాణ్యమైన కోక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు అందించింది. వినికిడి లోపం తో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొం టున్న వేలాది మంది వ్యక్తుల జీవితాలను మార్చింది. ఇంతకు ముందు అపోలో కాక్లియర్ ఇంప్లాంట్ క్లినిక్ ఒకే రోజులో 18 సర్జరీలు చేసినందుకు లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గుర్తింపు పొందింది. అపోలో కాక్లియర్ ఇంప్లాంట్ ప్రోగ్రామ్ భారతదేశంలో,దక్షిణాసియా లో అతి పెద్ద పీడియాట్రిక్ ఇంప్లాంట్ ప్రోగ్రామ్ ల లో ఒకటిగా పేరుగాంచింది. ఈ మల్టీడిసిప్లినరీ బృందం వినికిడి సమస్యలు ఉన్న నవజాత శిశువుల నుంచి చిన్న పిల్లలు, వృద్ధుల వరకు కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు చేయడంలో ప్రత్యేక నైపుణ్యాన్ని కలిగి ఉంది. వినికిడి లోపం ఉన్న అన్ని వయసుల పిల్లలు పెద్దలకు ఈ బృందం అత్యాధునిక వైద్య సేవలు అందిస్తుంది. వినికిడి లోపం ఉన్నవారికి కాక్లియర్ ఇంప్లాంట్లు ఒక వరంగా మారాయి. వినికిడి లోపంతో గతంలో ఎలాంటి శబ్దాలు వినలేక ధ్వని మాధుర్యాన్ని అనుభవించలేకపోయిన వ్యక్తులకు కాక్లియర్ ఇంప్లాంట్లు వినికిడి అనుభూతిని అందిస్తుంది. ఈ విజయం అపోలో ఆసుపత్రి వైద్య నిపుణుల సామర్థ్యాలను ప్రతిబింబించడమే కాకుండా రోగులు,వారి కుటుంబ సభ్యుల్లో అపోలో హాస్పిటల్స్



పై ఉంచిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెడుతుందని ఈ సందర్భంగా డాక్టర్ ఈ.సి వినయ్ కుమార్ తెలిపారు. 2500 కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసి మైలురాయిని చేరుకోవడం తమ బృందం అంకితభావానికి, తమ వద్దకు వచ్చిన రోగుల నమ్మకానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. వ్యక్తులు ధ్వని ద్వారా ప్రపంచంతో తిరిగి కనెక్ట్ అయ్యేలా చేయడంలో విజయవంతంగా కాక్లియర్ ఇంప్లాంట్స్ సర్జరీ పూర్తి చేసుకుని తమ జీవితాల లో విజయాలను అందుకున్న.. జాతీయ టెన్నిస్ ఛాంపియన్,ఎల్.సాయి చందన్, యూట్యూబర్ – యశ్వంత్ రెడ్డి – 9 వ తరగతి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ల్లో చదువుతున్నాడు.ఇంప్లాంటేషన్ (కాక్లియర్) ఆడియాలజిస్ట్ (అపోలో హాస్పిటల్స్) అనూష తమ అనుభవాలను పంచుకున్నారు.

## గోల్కొండ డివిజన్‌లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో పనులపై సమీక్షా నిర్వహించిన ఎంపి అసదుద్దీన్ ఓవైసీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ ఎం.పి. అసదుద్దీన్ ఓవైసీ ప్రత్యేకంగా కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌తోకల్సి గోల్కొండ డివిజన్‌లో పర్యటించి, సంబంధిత శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించి,పెండింగ్‌లోనున్న అభివృద్ధి పనుల గురించి సంబంధిత అధికారులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా మానిటోరింగ్,ద కంట్రోల్ అండ్ హెల్ప్ హెస్క్ కౌంటర్‌లవద్ద సహాయకులతో సమీక్షా నిర్వహించారు.



ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తెలంగాణ పౌర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ శ్రీనివాసా చారి నీ కలసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రంథాలయ సంస్థ ప్రగతికి డైరెక్టర్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గ్రంథాలయాల మనుగడకు వెన్నుముకగా ఉన్నారని వారి సంక్షేమానికి వారి సమస్యల సాధనకు కృషి చేస్తామని డైరెక్టర్ పేర్కొన్నారు. శ్రీకాంత్ రామాంజనేయ రెడ్డి రాజేష్ పాల్గొన్నారు. **–ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలనుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకపోతున్న కెటిఆర్ -జమాల్‌పూర్ బందూలాల్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రజలు బి.ఆర్.ఎస్. కుటుంబ నియంత పాలనకు,అవినీతి,లంచగొండితనం,స్కామ్‌ల పాలనకు వ్యతిరేకంగా బి.ఆర్.ఎస్. పార్టీని ఓడించి,కాంగ్రెస్ పార్టీకి తమ విలువైన ఓటువేసి కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టడంతో,రాష్ట్రంలో బి.ఆర్.ఎస్.పార్టీకి కాలం చెల్లిపోవడంతో ఒక్కసారిగా మాజీ మంత్రి కె.టి.ఆర్. తీవ్ర షాక్‌కు గురిఅయి,కాంగ్రెస్ పార్టీమీద లేనిపోని వ్యాఖ్యలు చేయడం ఆయనకు తగదని టి.పి.సి.సి. కార్యదర్శి జమాల్‌పూర్ బందూలాల్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జమాల్‌పూర్ బందూలాల్ మాట్లాడుతూ బి.ఆర్.ఎస్. పార్టీ అధికారం పోవడంతో కె.టి.ఆర్.కు పిచ్చిముదిరిపోయి, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను 420గా వ్యాఖ్యనించి,ప్రజల్లో మరింత తమ పరువును బి.ఆర్.ఎస్.పార్టీ పొగొట్టుకుంటుందన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఏన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలకు ఎంతో ఆకర్షితులై, ఏన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని అప్పగించడంతో, ఒక్కసారిగా కె.సి.ఆర్. కుటుంబం జీర్ణించుకోలేకపోతుందన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ళ అవినీతి,స్కామ్,నియంత పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల తెలంగాణగా మార్చిన ఘనతకూడ బి.ఆర్.ఎస్.పార్టీకే దక్కిందని,దేశంలోని ఏ రాష్ట్రంలో కూడ ఇంత భారీగా రాష్ట్రాలు అప్పుల్లోలేవని,కేవలం తెలంగాణ రాష్ట్రమే దేశంలోని అన్ని రాష్ట్రాల్లోకెల్ల అత్యధికంగా అప్పులపాలు అయిందని,అభివృద్ధి పేరుతో కె.సి.ఆర్.కుటుంబం కమీషన్లకు పాల్పడి,ప్రజా ధనాన్ని విచ్చలవిడిగా దుర్వినియోగం చేసిన ఘనతకూడ బి.ఆర్.ఎస్.కే దక్కిందని ఆయన ఏద్దువా చేశారు. కె.సి.ఆర్.పాలనలో చోటుచేసుకున్న అవినీతి,లంచగొండితనం, నీటిపారుదల ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతిపై ప్రత్యేక విచారణ జరిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ఆదేశాలు జారీ చేసేందుకు సిద్ధం అయిందని బందూలాల్ గుర్తు చేశారు.

## ఛలో పార్లమెంట్‌ను విజయవంతం చేయాలి

**-ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్షకార్యదర్శులు అరుణ్‌కుమార్**




చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 5) ః ఉచిత విద్య, ఉపాధి కల్పనకై ఈనెల 12న ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్షకార్యదర్శులు బేగరి అరుణ్‌కుమార్, శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో ఛలో పార్లమెంట్ వాల్ పోస్టర్‌ను అవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం విద్యరంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు అందరికి ఉచిత విద్య, ఉపాధి కల్పించాలని ఈనెల 12న ఛలో పార్లమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగాన్ని 3శాతమే నిధులు కేటాయిస్తున్నారని మండిపడ్డారు. ఈ బడ్జెట్ సమావేశంలో విద్యారంగానికి కనీసం 20శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 10లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ కమిటీ సభ్యులు మాణిక్యం, చారి, విష్ణువర్దన్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## నేడు నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలి

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 5) ః ఈనెల 6న జాతీయ స్థాయిలో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు నానిభానుప్రసాద్ మాదిగ తెలిపారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జనవరి 6న గుంటూర్ జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో మాదిగ విద్యార్థి సమాఖ్య జాతీయ మహాసభకు ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ అనుమతి నిరాకరించారని, అందుకు జనవరి 6న జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల, యూనివర్సిటీల ఎదుట ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యల్లో మహాధర్నాలు నిర్వహించాలని తెలిపారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న గగన్ విహారి టూర్స్ అండ్ ట్రావెల్స్ సంస్థ ఫౌండర్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ కుమార్



హిమాయత్ నగర్ ,.మేజర్ న్యూస్ : ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్న టూరిజం మరియు టూరింగ్ రంగంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు తాము 45 రోజుల క్రాస్ కోర్సుతో అండగా నిలుస్తున్నామని గగన్ విహారి టూర్స్ అండ్ ట్రావెల్స్ సంస్థ వ్యవస్థాపకులు , మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు నారాయణగూడ లోని సంస్థ కార్యాలయంలో జరిగిన సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ... డిగ్రీ చదివిన విద్యార్థులకు స్టైఫండ్ తో కూడిన ఇంటర్నెట్ షిప్ ప్రోగ్రాం ను అందిస్తున్నామని అన్నారు. తమ సంస్థ తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖ గుర్తింపు పొందిన నేపథ్యంలో, కోర్సు పూర్తయిన అనంతరం సర్టిఫికేషన్ ఇన్ ఎయిర్ టికెటింగ్, సర్టిఫికేషన్ ఇన్ టూరిజం అండ్ ట్రావెలింగ్ రంగాలలో సర్టిఫికెట్ అందిస్తామని చెప్పారు. పలు కళాశాల విద్యార్థులకు ప్రతినెల షార్ట్ టర్మ్ సర్టిఫైడ్ కోర్సులను కూడా అందిస్తున్నామని వివరించారు. 2008లో ప్రారంభమైన తమ సంస్థ 15 ఏళ్లుగా 8,000 మంది రిపీటెడ్ కస్టమర్లు, ఇతర కస్టమర్లతో కలిపి దాదావు 15 వేల మందికి సేవలు అందించామని తెలిపారు. తాము హాలిడే ప్యాకేజీలు, ఫ్యామిలీ ప్యాకేజీలు, డివోషనల్ టూర్స్, హనీమూన్ ప్యాకేజీలను తక్కువ ధరలకే అందించనున్నామని తెలిపారు. ఐ ఏ టీ ఏ గుర్తింపు పొందిన తాము ఎడ్యుకేషన్ నిమిత్తం వివిధ దేశాలకు వెళ్లే విద్యార్థులకు స్పెషల్ డిస్కౌంట్ ల పేరిట అదనపు బ్యాగేజీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు .ఆన్లైన్ ధరలకంటే తక్కువ ధరలలో అత్యధిక సదుపాయాలు కల్పిస్తున్న సంస్థగా గగన విహారి ఎండ్ల తరబడి కస్టమర్ల నమ్మకాన్ని పొందిందనీ అజయ్ కుమార్ వెల్లడించారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

## – అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్





సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: ప్రజల మన్ననలు పొందేలా రుచికరమైన ఆహార ఉత్పత్తులను తయారు చేసి గొప్ప మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. మండల పరిధిలోని ఇర్కోడు గ్రామంలో పచ్చళ్లను తయారు చేసే ఇర్కోడ్ మహిళా సమాఖ్య ఫుడ్ ప్రోడక్ట్ సంఘం సభ్యుల బృందం హైదరాబాద్ లోని కంట్రీ చికెన్ వారితో ఒప్పందం చేసుకున్న నేపథ్యంలో గ్రామ సమీపంలోని స్లాటర్ హౌజ్ లో ఆరు రోజులపాటు వారికి కంట్రీ చికెన్ వారు వెజ్, నాన్ వెజ్ ప్రత్యేక వంటకాల పై వారికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం అడిషనల్ కలెక్టర్ శిక్షణ పొందుతున్న సంఘ సభ్యులను అభినందించి పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణలో మెలుకువలు పొంది మంచి నాణ్యమైన, రుచికరమైన అన్ని రకాల ఉత్పత్తులు తయారుచేసి ప్రజల మన్ననలను పొంది అధికంగా విక్రయాలను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో జగదేవ్, అడిషనల్ డీఆర్డీవో రవీందర్, ఎంపీడీవో కుమారస్వామి, డీపీఎం కరుణాకర్, వాసుదేవు, సాగర్, ఏపీఎం విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడ్ గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. రూరల్ ఎస్సై కిరణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... ఎలుకతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన పైండ్ల జైపాల్ రెడ్డి 50 కుటుంబంతో కలిసి బ్రతుకుతెరువు కోసం రూరల్ మండల పరిధిలోని బుసాపూర్ గ్రామ శివారులోని ఓ ఫామ్ లో పనిచేస్తున్నాడు. కాగా రోజులాగే పని నిమిత్తం సిద్దిపేటకు వెళ్లిన అతను తిరిగి ఫామ్ కు వస్తున్న సమయంలో ఇరుకోడు గ్రామం సమీపంలో ఉన్న లిక్కర్ గోదాము నుండి బయటికి వచ్చిన వాహనం అతని బైకును వేగంగా ఢీకొట్టడంతో బైక్ పై నుండి పడి తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే చనిపోయాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ సజావుగా జరగాలి

- దరఖాస్తుదారులకు సహకరించాలి.
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు సరిగ్గా దరఖాస్తులు నింపేలా సహకరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత కౌంటర్ ఇన్చార్జిలకి సూచించారు. దరఖాస్తుల లో ఏవేని వివరాలు పూరించనట్లయితే, వారికి తెలియజేసి పూర్తి వివరాలతో దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు.సంగారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని 31వ వార్డు కు సంబంధించి విద్యానగర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు పెట్టిన కౌంటర్లు, సిబ్బంది వివరాలను కలెక్టర్కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దరఖాస్తులు పూర్తిస్థాయిలో నింపలేని వారికి, నిరక్షరాస్యులకు దరఖాస్తులను పూరించడంలో పూర్తి సహకారాన్ని అందించాలని సూచించారు. ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న తీరుతెన్నులను, రిజిస్టర్లలో నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. ప్రజలకు దరఖాస్తుఫారాలు అందుబాటులో ఉంచారా అని ఆరా తీశారు. దరఖాస్తులు పూరించేందుకు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లు, దరఖాస్తుల స్వీకరిస్తున్న కౌంటర్ల వద్దకు వెళ్లి అధికారులు స్వీకరించిన అప్లికేషన్లను స్వయంగా పరిశీలించారు. దరఖాస్తుదారులకు తప్పనిసరిగా రసీదు అందించాలని, ప్రజలు సమర్పించే అన్ని దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులను వెంట వెంటనే రోజువారీగా ఆన్ లైన్ లో వివరాలను నమోదు చేయాలని సూచించారు. అక్కడే ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్యశాఖ మెడికల్ క్యాంప్ ను కలెక్టర్ పరిశీలించారు. మెడికల్ క్యాంపులో ఎవరైనా చూపించుకుంటు న్నారా ,మందులు ఏవేవి ఉన్నాయి అంటూ డాక్టర్ నుఆరా తీశారు. దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చిన వారు ఎక్కువగా బిపి చెక్ చేసు కుంటున్నారని, అవసరమైన మందులు తీసుకుంటున్నారని వైద్య బృందం కలెక్టర్ కి తెలిపారు.అనంతరం కలెక్టర్ పలువురి నుండి దరఖాస్తులను స్వీకరించి రసీదులను అందజేశారు.కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్డిఓ రవీందర్ రెడ్డి, తహసిల్దార్, తదితరులు ఉన్నారు.

# ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి



బెజ్జంకి, సూర్యన్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం నిర్ణయించిన గడువు నేటికి చివరి రోజని గ్యారెంటీ పథకాలకు గాను కుటుంబాలన్నీ ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మండలాధ్యక్షుడు మాంకాల ప్రవీణ్ శుక్రవారం తెలిపారు.

# చికిత్సకు సహాయమందజేయడం హర్షణీయం



బెజ్జంకి,సూర్యన్యూస్: వైద్య చికిత్స కోసం అభ్యర్థించిన వెంటనే మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఎల్ఓసీ అందజేయడం హర్షణీయమని శుక్రవారం ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామానికి చెందిన బండోజు స్వరూప వైద్య చికిత్స కోసం రూ.2 లక్షల ఎల్ఓసీ అందజేయడంతో ఎమ్మెల్యే కవ్వంపల్లికి సుధీర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# చౌక ధర దుకాణల బియ్యం బ్లాక్ మార్కెటింగ్ కాకుండా కట్టుదిట్టమైన నిఘా

## జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



సంగారెడ్డి మేజ న్యూస్ ప్రతినిధి ; చౌక ధర దుకాణల బియ్యం బ్లాక్ మార్కెటింగ్ కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులకు ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా పౌరసరఫరాల అధికారులు,డి ఆర్ డి ఓ,డి సి ఓ తదితరులతో సమావేశమై వానాకాలం సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు, ఏర్పాటుచేసిన సెంటర్లు, గన్ని బ్యాగుల వివరాలు, రేషన్ కార్డుల పెండింగ్, రైస్ మిల్లింగ్ కెపాసిటీ, మిల్లర్ల వివరాలు, సీఎంఆర్ డెలివరీ తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చౌక ధర దుకాణాల బియ్యం బ్లాక్ మార్కెట్ కు తరలకుండా గట్టి నిఘా పెంచాలన్నారు. ఎన్ ఫోర్స్ మెంట్ పెంచి, రెగ్యులర్గా విస్తృతమైన తనిఖీలు చేపట్టాలని సూచించారు.మిల్లర్లు త్వరితగతిన కస్టం మిల్లింగ్ రైస్ (సీఎం ఆర్) అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాణ్యమైన కస్టం మిల్లింగ్ రైస్ ను తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు వానాకాలం-ఖరీఫ్ కు సంబంధించి 96 శాతం సీఎంఆర్ పూర్తయిందని, రబీ కి సంబంధించి 31 శాతం పూర్తయిందని పౌరసరఫరాల అధికారులు కలెక్టర్కు తెలిపారు. వంద శాతం సీఎంఆర్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో డి ఎస్ ఓ వనజాత, సివిల్ సప్లై డి ఎం. సుగుణ బాయ్, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, డిసిఓ తుమ్మ ప్రసాద్, అదనపు పీడీ సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# కిష్టయ్యపల్లిలో అయోధ్య అక్షంతల పంపిణీ




జిన్నారం మేజర్ న్యూస్:సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కిష్టయ్య పల్లి గ్రామంలో అయోధ్య రాముని అక్షంతలను శుక్రవారం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బసెట్టి రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన... దరఖాస్తుల డాటా ఎంట్రీ

మొదటిపేజీ తరువాయి...
అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. ముందస్తు ప్రణాళికతో నిర్ణీత సమయంలోగా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని సూచించారు . ఏవేని సందేహాలు ఉన్నట్లయితే జిల్లాస్థాయి కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలన్నారు.అంతకుముందు ప్రజా పాలన దరఖాస్తుల లోని అంశాలకు సంబంధించిన డేటా ఎంట్రీ ఏ విధంగా చేయాలన్న దానిపై మాస్టర్ ట్రైనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.పలువురు డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంపీడీవోలు తహసీల్దార్లు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు,తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు స్వీకరించిన ప్రజాప్రతినిధులు




జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో శుక్రవారం ఆరు గ్యారెంటీల ప్రజాపాలన కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ పాల్గొని ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, స్థానిక సర్పంచ్ ఆంజనేయులు ,ఉపసర్పంచ్ రవీందర్, వార్డు సభ్యులు అధికారులు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## పేద బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..

: నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి.



మొదటిపేజీ తరువాయి...
పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పేద బడుగు బలహీనవర్గాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.. శుక్రవారం మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని పలువురు లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని వివరించారు.. ఆరు గ్యారంటీలను ప్రజలకు అందించేందుకే ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు.. గత టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాల మోసం చేసిందని విమర్శించారు. మిగులు బడ్జెట్గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని విమర్శించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్.. సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్.. ఉపసర్పంచ్ దశరథ్ . మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధుసూదన్.. నాయకులు సురేందర్ రెడ్డి ఆర్యన్ సంతోష్ కుమార్ రాజేందర్ గౌడ్ జనార్దన్.. దాచా సంగమేశ్వర్.. పండరి.. గంగారెడ్డి.. తదితరులు పాల్గొన్నారు.

## ఘాటైన విష వాయువులతో ఉక్కిరిబిక్కిరి



జిన్నారం మేజర్ న్యూస్:మంచు పొగ ముసుగులో ఘాటైన విష వాయువులను వాతావరణం లోకి విడుదల చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.గత వారం రోజులుగా బొల్లారం పారిశ్రామిక వాడలోని పలు పరిశ్రమలు వాతావరణ ప్రతికూల పరిస్థితులను అదునుగా చేసుకొని పెద్ద ఎత్తున విషవాయువులను వాతావరణం లోకి విడుదల చేస్తున్నారు. విడుదల చేసిన విష వాయువులతో ఊపిరి ఆగిపోయినంత పనవుతోందనీ పారిశ్రామిక వాడ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫార్మా, రసాయన పరిశ్రమలు మంచు పొగ ముసుగులో విషం చిమ్ముతుండటంతో పారిశ్రామిక వాడ ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఇక్కడకు వచ్చి ఒక్క క్షణం ఉంటే తాము పడుతున్న బాధ తెలుస్తుందని స్థానికులు వాపోతున్నారు.

## టిపిటిఎఫ్ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ





గజ్వేల్, మేజర్ న్యూస్; నూతన సంవత్సరం సందర్భంగా టిపిటిఎఫ్ 2024 డైరీ ని గజ్వేల్ జోన్ కార్యాలయంలో రాష్ట్ర కన్వీనర్ రాజు, జోన్ కన్వీనర్ సుంచు నరేందర్, జోన్ కో కన్వీనర్ విద్య సాగర్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 సంవత్సరంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావాలని ఆకాంక్షించారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, మొదటి తారీఖున వేతనాలు చెల్లించాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, బదిలీ అయ్యి రిలీవ్ కాని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేస్తున్న ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఉన్నతి కార్యక్రమాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండలాల బాధ్యులు తాళ్ల నాగరాజు, యాదయ్య, శేషా చారీ, అక్కారం సత్తయ్య, కటుకం రాజయ్య, ఓటరికారి శ్రీనివాస్, దమ్మని మల్లయ్య, మరియు ఉపాధ్యాయులు వర ప్రసాద్, కృష్ణ, భాస్కర్, శ్రీనివాస్, మెట్టయ్య, నర్సింగ రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయన్ని సందర్శించిన హంపి పీఠాధిపతి

గజ్వేల్, మేజర్ న్యూస్; గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో గల లక్ష్మాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి స్వామి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు





మాట్లాడుతూ సనాతన హిందూ మత సంప్రదాయాన్ని పాటించాలని, భక్తి భావంతో సమ సమాజం మెలగాలని బోధించారు. సమ్మక్క సారలమ్మ త్యాగాన్ని కొనియాడారు. వారి ఔన్నత్యానికి ప్రతీకంగానే తెలంగాణలో సమ్మక్క సారలమ్మ జాతర అందరికీ స్ఫూర్తిదాయమని తెలియజేశారు. గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో గల లక్ష్మాపూర్ గ్రామంలో ఈ అలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని కోరారు. అనంతరం గో సంరక్షణకు పశుగ్రాసం వేసి గోవులని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ పూజారి పర్శరాములు పద్మ, దినేష్, గ్రామ సర్పంచ్ కొల్చేల్మె స్వామి, ఉప సర్పంచ్ చింతకింది స్వామి, దావత్ శ్రీనివాస్, పోతుల కిషన్, యాదగిరి, ఎస్. కనకరాజు, తదితరులు భక్తులు పాల్గొన్నారు.

# ఏఐఎఫ్ బీ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

- ప్రతి నిరుపేదకు ఆరు గ్యారెంటీలను అందించాలి
- రేషన్ కార్డ్ లేకున్నా దరఖాస్తు చేసుకునే వెసలు బాటు కల్పించాలి
- రైతు బంధు అయిదు ఎకరాలకే పరిమితం చేయాలి
- ప్రజాపాలన దరఖాస్తు గడువును పెంచాలి
- రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాములు యాదవ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన దరఖాస్తుల గడువును పెంచాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్ బీ) పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాములు యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎల్బీనగర్ లోని పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ - 2024ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో లక్షలాది మంది పేదలు సంక్షేమ పథకాల లబ్ధి పొందేందుకు అర్హులుగా ఉన్నారని, వీరంతా ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకునేందుకు మరింత గడువు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రైతుబంధు ఐదు ఎకరాల కే పరిమితం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నూతన ప్రభుత్వం రైతుబంధు సాయం కింద ఒక ఎకరానికి నిధులు ఇచ్చిందని , ఇంకా నాలుగు ఎకరాల వరకు డబ్బులు రైతుల అకౌంట్లలో జమ చేయాలని కోరారు. రేషన్ కార్డులు లేకున్నా అర్హులకు ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాదిమంది పేదలు రేషన్ కార్డుల మంజూరు కోసం ఎదురుచూస్తున్నారని, వీరందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఐఎఫ్ బీ పార్టీ ఎప్పటికీ ప్రజలకు అండగా నిలుస్తుందని, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతుందని రాములు యాదవ్ చెప్పారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ శివలింగం ఉపాధ్యక్షులు పి. మల్లేష్ యాదవ్, ఏ ఐ ఎఫ్ బి నాయకులు దార్ల రాజు స్వామి, సిద్దు, భీమ్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# కోవిడ్ వేరియంట్ సమస్యలకు పరిష్కారాన్ని అందిస్తున్న ఓమ్ని హాస్పిటల్

OMNI Hospitals



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థ అయిన ఓమ్ని హాస్పిటల్, కోవిడ్ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తుంది చురుకైన చర్యల ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియజేయాలని, టీజేఎన్ 1 కి వ్యతిరేకంగా ప్రాథమిక రక్షణగా, టీకా, బూస్టర్ వ్యాక్సిన్లు ఈ వేరియంట్ కు వ్యతిరేకంగా గణనీయమైన రక్షణను అందిస్తాయని అధ్యయనాలు ధ్రువీకరిస్తున్నాయి. ముఖ్యంగా ఇంటి లోపల లేదా రద్దీగా ఉండే ప్రదేశాలలో బాగా సరిపోయే మాస్క్ లను ధరించడం, వ్యాధి అంటుకునే ప్రమాదాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అదనపు రక్షణ కోసం ఎన్95 లేదా కేఎన్ 95 మాస్క్ లను ధరించి .ఇతరుల నుండి, ముఖ్యంగా అనారోగ్యంతో ఉన్నవారు లేదా టీకాలు వేయించుకోని వారి నుండి కనీసం 6 అడుగుల సురక్షి తమైన భౌతిక దూరాన్ని పాటించడం చాలా అవసరం. కనీసం 20 సెకన్ల పాటు సబ్బు, నీటితో క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవడం లేదా ఆల్కహాల్ ఆధారిత హ్యాండ్ శానిటైజర్లను ఉపయోగించడం వల్ల చాలావరకు కోవిడ్ ని తగ్గించవచ్చని . ఏదైనా కోవిడ్-వంటి లక్షణాలు ఉన్నట్లయితే, వ్యక్తులు తక్షణమే ఒంటరిగా ఉండాలని, పరీక్షలు చేయించు కోవాలని, వ్యాధికి గురయ్యే అవకాశాల గురించి సన్నిహిత పరిచయస్తులకు తెలియజేయాల్సిందిగా కోరుతున్నాం. కోవిడ్ లక్షణాలు జ్వరం, దగ్గు, ముక్కు కారటం, గొంతు నొప్పి, అలసట, తలనొప్పి వంటి ఇతర కొవిడ్-19 వేరియంట్ల అనేక లక్షణాలను కలిగి ఉంటుంది. ప్రత్యేక లక్షణాల విషయానికి వస్తే వికారం, వాంతు లు, విరేచనాలు వంటి జీర్ణశయాంతర లక్షణాలతో పోలికలను కలిగి ఉంటాయి. తేలికపాటి జేఎన్.1 ఇన్ఫెక్షన్ల చికిత్స కోసం సాధారణంగా ఇంట్లో సపోర్టివ్ సంరక్షణ సరిపోతుంది. విశ్రాంతి, బాగా ద్రవపదార్థాలు తీసుకోవడం చేయాలి. జ్వరం, నొప్పి కోసం ఓవర్-ది-కౌంటర్ మందులు వాడవచ్చు. మంచి పోషకాహారాన్ని తీసుకోవాలి అని తెలియజేశారు

# శ్రీజగన్నాథ్ ద్వార్ మఠ్‌లో జరుగుతున్న శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన యజ్ఞంకు భక్తుల నుంచి విశేష స్పందన



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: బేగంబజార్ ధర్తీమాత దేవాలయం మార్వాడి హిందీ విద్యాలయం ప్రక్కనగల చారిత్రాత్మకమైన శ్రీజగన్నాథ్ ద్వార్ మఠ్ ఖాకీ అఖాడా ప్రాంగణంలో జనవరి 1వ తేదినుంచి ప్రారంభం అయిన "అమృత్ మహోత్సవ్ -శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన మహాయజ్ఞం" ప్రవచనాలను శ్రీశ్రీ 108 శ్రీమహంత్ జయదేవ్ దాస్‌జీ ఖాకి మహరాజ్ ప్రియ శిష్యుడు బాల్ యోగి బ్రహ్మర్షి అమృతదాస్ ఖాకీజీ మహరాజ్‌చేత నిర్వహిస్తున్న "అమృత్ మహోత్సవ్ - శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన మహయజ్ఞం" ప్రవచనాల బోధన కార్యక్రమానికి ప్రతినిత్యం భక్తులనుంచి విశేష స్పందన వస్తోంది. ప్రారంభంలో కొద్ది మంది భక్తులతో ప్రారంభం అయిన శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన మహాయజ్ఞం ప్రవచనాల కార్యక్రమం ఒక్కసారిగా వందల సంఖ్యలో దాటిపోయి,జగన్నాథ్ మఠం ప్రాంగణం అంతా వందలాది మంది భక్తులతో క్రిక్కిరిసిపోయింది. ఈ మఠం ప్రాంగణం అంతా భక్తి,అధ్యాత్మిక శోభతో దద్దరిల్లిపోయింది. గురువారం,శుక్రవారం రోజు మఠం ప్రారంభం అంతా పెద్ద సంఖ్యలో భక్తులతో నిండిపోయింది. అయినప్పటికి,భక్తులుమాత్రం గోడల ప్రక్కన నిలబడి బ్రహ్మర్షి అమృతదాస్ ఖాకీజీ మహరాజ్ అధ్యాత్మిక ప్రవచనాలను ఎంతో భక్తి,శ్రద్ధతో ఆలకించారు. గురువారం రాత్రి నిర్వహించిన వామన్ అవతార్,శ్రీరామ్ చరిత్ర,శ్రీకృష్ణ జన్మోత్సవంకు సంబంధించిన కథను మహరాజ్ ఎంతో చక్కగా భక్తులకు వినిపించారు. శుక్రవారం





సాయంత్రం రోజున మఠం ప్రాంగణం వేదికవద్ద మహరాజ్ ప్రత్యేకంగా శ్రీకృష్ణ బాల లీలలు,మఖన్ చోరి,గోవర్ధన్ లీలా,ఛప్పన్ భోగ్‌వంటి కథలను ఎంతో చక్కగా భక్తులకు బోధించారు. భక్తులుసైతం మహరాజ్ ప్రవచనాలను ఎంతో భక్తి,శ్రద్ధతో తిలకించారు. అనంతరం భక్తులందరు బాల్ యోగి బ్రహ్మర్షి అమృతదాస్ ఖాకీజీ మహరాజ్‌ను దర్శించుకుని,ఆయనకు సాష్టాంగ నమస్కారాలుచేసి ,మహరాజ్‌ద్వారా తగిన ఆశీర్వాదం తీసుకున్నారు. చివరగా భక్తులందరికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహరాజ్ శిష్యులు ఎంతో శ్రద్ధతో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టారు.

# కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆహ్వానం



కాప్రా, మేజర్‌న్యూస్ : తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 21వ తేదీన తిరుమల తిరుపతి దేవస్థానం, హనుమత్ దీక్ష పీఠం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ దుర్గ ప్రసాద్ స్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీలో శుక్రవారం ఆమెకు ఆహ్వాన లేఖను అందజేశారు. కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం కమిటీ చైర్మన్ నందనంపాటి రామాంజనేయులు (రాము), విశ్వహిందూ పరిషత్ విహెచ్ పి జాతీయ కోఆర్డినేటర్ రాఘవులు, విశ్రాంత లేబర్ కమిషనర్ శ్రీనివాసరావు తదితరులు ద్రౌపది ముర్మును కలిసి కోటి హనుమాన్ చాలీసా కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ విషయంలో ద్రౌపది ముర్ము సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ కో కన్వీనర్ అశ్విని హెయిర్ ఆయిల్ ఎండి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పాలన అభయహస్తం రేపు చివరి రోజు కావడంతో ఇంకా ఈ పథకాల కొరకు దరఖాస్తు చేసుకోలేని వారు ఎవరైనా ఉంటే మర్చిపోకుండా దరఖాస్తు చేసుకోవాలని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తెలియజేశారు. శుక్రవారం అన్నపూర్ణ కాలనీ కమ్యూనిటీ హాల్ లో జరుగుతున్న అభయహస్తం కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ తో కలిసి ఆయన పర్యవేక్షించారు.రేపు చివరి రోజు కావున ప్రత్యేకంగా కార్తికేయ నగర్ రీడింగ్ రూమ్ లో మరియు హెచ్ఎంటి నగర్ రీడింగ్ రూమ్ లో అవే హస్తం దరఖాస్తులు తీసుకోనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బారసా నాయకులు ముత్యంరెడ్డి విట్టల్ యాదవ్ ప్రీతి రెడ్డి రమేష్ గౌడ్ కట్ట బుచ్చన్న గౌడ్ లడ్డు శివ అషు దేవులపల్లి యాదగిరి స్వామి అర్జున్ తదితరులు పాల్గొన్నారు

# సిసి రోడ్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ పరిధిలోని సాయి ప్రకాష్ నగర్ లో కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో మంజూరైన సిసి రోడ్ పనులకు కాలనీ ప్రతినిధులతో కలిసి శుక్రవారం ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు. ఎక్కడైతే మౌలిక వసతులు లేక ఇబ్బందులు గురవుతున్న కాలనీలకు వెంటనే మౌలిక వసతులు కల్పన కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి ప్రకాష్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాఘవేందర్, ప్రవీణ్, రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, మోహన్ ,పటేల్ ,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రనాయక్, మమత ,మల్లేష్ గౌడ్ ,రేణుక గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ స్టేషన్లను సందర్శించిన నూతన డైరెక్టర్ వి. బి. కమలహాసన్ రెడ్డి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నారాయణగూడ లోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు నాంపల్లి, నారాయణగూడ లను శుక్రవారం డ్రగ్స్ మరియు ఎక్సైజ్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ గా నూతనంగా విధులను చేపట్టిన వి.బి కమలహాసన్ రెడ్డి సందర్శించారు. ఈ మేరకు నాంపల్లి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ వర్మ స్టేషన్ కు నూతనంగా విచ్చేసిన డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి, జాయింట్ కమిషనర్లు కురేసి, శాస్త్రి,హైదరాబాద్ ఎక్సైజ్ సూపరెండెంట్ విజయరావుల ను సిబ్బందితో కలిసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం స్టేషన్లోని పలు విభాగాలను దగ్గరుండి చూపించారు. ఈ సందర్భంగా కమలహాసన్ రెడ్డి స్టేషన్ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న నారాయణగూడ ఎక్సైజ్ స్టేషన్ భవన్ ను ప్రత్యేకంగా పరిశీలించారు. ప్రారంభోత్సవానికి నోసుకొక పోవడంపై గల సమస్యను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, వివిధ కేసుల్లో దొరికిన వాహనాల వివరాలు సక్రమంగా నమోదు చేయాలని, కేసుల వివరాలు, స్టాఫ్ వివరాలు వారు చేస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత స్టేషన్ భవనం చాలా పురాతనంగా ఉండడంతో ప్రతి అంగుళాన్ని పరిశీలిస్తూ, భవనం నిజాం కాలంలో నిర్మించినట్లుగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా సిఐ భవనం చాలా పురాతనమైనది కావడంతో ,వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివరించారు .భవనం... రోడ్డుతో పోలిస్తే కిందికి ఉండటం వల్ల వర్షపు నీరు మోకాళ్ళ లోతులో ఆగుతుందని తెలిపారు. వర్షం వచ్చే సమయంలో భవనంలో ఉండేందుకు వీలుగా ఉండదని అన్నారు. ఈ విషయాలను విన్న కమలహాసన్ రెడ్డి, ప్రభుత్వం దృాఎష్టికి తీసుకెళ్తానని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు స్టేషన్ పరిధిలో ఉన్న ప్రాంతాలకు డ్రగ్స్, గంజాయి ,కల్తీ



మందు రాకుండా చూసుకోవాలని గుర్తు చేశారు. వైన్ షావుల వద్ద ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయాలని, మైనర్లకు మందు అందకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. విధుల్లో అలసత్వం ఉండరాదని, ఎప్పటికప్పుడు గస్తీని పకడ్బందీగా నిర్వహించాలని ఇన్స్పెక్టర్ సుధాకర్ వర్మకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ ఆఫ్ హైదరాబాద్ ఇన్స్పెక్టర్ కంచర్ల కరుణ, ఎస్సై ప్రియాంక, సంపత్, హెడ్ కానిస్టేబుల్స్ మహేశ్వరరావు, రాజేష్, శ్రీధర్, కానిస్టేబుల్స్ అనూష, అర్చన ,సరిత, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు స్థలం, పెన్షన్ ఇవ్వాలి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఉద్యమకారుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారెంటీ హామీలలో 250 గజాల స్థలము, పెన్షన్ సౌకర్యాలను కల్పించినందుకు తాము 17 పార్లమెంటు నియోజకవర్గాలలో కృాఎతజ్ఞత సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్ వెల్లడించారు. శుక్రవారం బషీర్బాగులోని దేశోద్ధారక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉద్యమకారుల ఫోరం నాయకులతో కలిసి మాట్లాడారు. తెలంగాణ తల్లి సోనియమ్మ సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల ఆత్మబంధువుగా నిలిచాడని కొనియాడారు. తాము జనవరి ఏడు నుంచి ఫిబ్రవరి 14 వరకు రేవంత్ రెడ్డికి ఉద్యమకారుల కృాఎతజ్ఞత సమావేశాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. మొదటగా పెద్దపల్లి, కరీంనగర్లలో నిర్వహిస్తున్నామని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిగా ఉద్యమకారులను విస్మరిస్తే ,రేవంత్ ఉద్యమకారుల సంక్షేమానికి అండగా నిలిచి వారి ఆత్మ గౌరవాన్ని ఇనుమడింప చేశారని కొనియాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ పిలువుమేరకు ఉద్యమకారులు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించారనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్ గా మారినప్పుడే కెసిఆర్ తెలంగాణ నుంచి దూరమయ్యాడని ధ్వజమెత్తారు. ఉద్యమకారుల ద్రోహి ఎవరో ... ఆత్మబంధువు ఎవరో తెలంగాణ ప్రజలు ఆలోచించాలని చీమ శ్రీనివాస్ అన్నారు. ఉద్యమకారుల గుర్తింపుకు కేసులను ప్రామాణికంగా చేయొద్దని, పేపర్ కటింగ్ , ఇతర గుర్తింపు లను ప్రాతిపదికగా తీసుకోవాలని ఫోరమ్ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి పి సురేందర్ రెడ్డి ,రంగారెడ్డి జిల్లా చైర్మన్ యాదిరెడ్డి, ఇంద్ర కుమార్ ,రాంబాబు ముదిరాజ్ ,విష్ణువర్ధన్, వెంకటేష్ గౌడ్, నరేందర్ గౌడ్ ,గగన్ కుమార్, నరసింహ గౌడ్, జంగా సుదర్శన్ ,యాలాల మహేశ్వర్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏ విషయంలోనైనా విఫలం అయితే ఏమాత్రం నిరాశ చెందకుండ తిరిగి ప్రయత్నించండి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఏవిషయంలోనైనా విఫలం అయితే,ఏమాత్రం నిరాశకు గురికావద్దని, ఆత్మ విశ్వాసంతో తిరిగి ప్రయత్నిస్తే తప్పకుండా విజయం సాధించడం ఖాయమని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ఉద్బోధించారు. శుక్రవారం యూసుఫ్గూడలోని స్త్రీ,శిశు సంక్షేమ శాఖ కమీషనర్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఇటీవల జిల్లా సంక్షేమ అధికారి,సిబ్బందికల్సి ఇక్కడనున్న అనాధ పిల్లలను చెన్నయ్లోని ఇస్రో కేంద్రం,ఇతర ప్రాంతాలకు విజా న యాత్రకు తీసుకునివెళ్ళి వచ్చిన సందర్భంగా అనాధ పిల్లలతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పుస్తకాలు ఒకవైపు విజ్ఞానాన్ని అందిస్తే,పరిసరాలు,తోటి విద్యార్థులతో చర్చించడం,ఇలాంటి విజ్ఞాన యాత్రల వలన విజ్ఞానం లభిస్తుందన్నారు. ప్రత్యేక్షంగా చూడటంవల్ల, ఆ విషయాలు ఏప్పటికి మర్చిపోరని,అవి మెదడులోనే నిక్షిప్తమై ఉంటాయన్నారు. ఇస్రోలని శాస్త్రవేత్తలుకూడా చిన్న చిన్న పాఠశాలల్లో చదివి ఉంటారని,వారు దానిని చాలా ఇష్టంగా చదివి ఈ స్థాయికి ఏదిగారని మనంకూడా ఇష్టంతో చదివితే ఆ స్థాయికి చేరుకోవచ్చన్నారు. మీరు ఏదైనా అనుకొని మీకై మీరు అడ్డంకులు సృష్టించకుంటే సాధించలేరని,అయితే ఏదైనా చేయలనే తపన,పట్టుదల ఉంటే తప్పక విజయాన్ని సాధించవచ్చని ఆయన చెప్పారు.దేనినైనా సాధించాలంటే అందుకు 100శాతం కష్టపడితేనే తగిన ఫలితాన్ని సాధించవచ్చని,మీరందరు జీవితంలో ఉన్నత స్థానానికి చేరాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆకాంక్షించారు. ఈ యాత్రను విజయవంతం చేసినందుకు జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్రావు,సిబ్బందిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా వారిని అభినందించారు.



# శ్రీవైష్ణవి కూచిపూడి రంగప్రవేశం

ముషీరాబాద్/రవీంద్రభారతి మేజర్ న్యూస్ – యువ నర్తకి వైష్ణవి కూచిపూడి రంగప్రవేశం రవీందభ్రారతిలో సమ్మోహనంగా జరిగింది.రాజా రాధారెడ్డి కౌసల్యా రెడ్డి యామిని రెడ్డి నృాఎత్య గురువులు వైష్ణవికి.11ఏళ్ళు గా వీరివద్ద నృాఎత్యం నేర్చుకున్నారు.నాలుగేళ్ల ప్రాయంలోనే వైష్ణవి నృాఎత్యం లో ప్రవేశించారు.నాట్య తరంగిణి లో వైష్ణవి హైదరాబాద్ ఢిల్లీ శాఖల్లో అనుసంధానంగా ఉన్నారు.పర్యావరణం పై జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ లో గ్రాడ్యుయేషన్ చేశారు వైష్ణవి.గురువులు ఈ కార్యక్రమం లో వైష్ణవి కి శుభాకాంక్షలు తెలిపారు.

# 2పుస్తకాలు ఆవిష్కరణ

ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : భారతీయ అనువాద కథల సంపుటి రేపెక్కడికి వెళ్తావు – డాక్టర్.రూపుకుమార్ డబ్బీకార్ రెండో పుస్తకం మనసులో మనసునై – వ్యాస సంపుటి రచన కె.అనందా చారి పుస్తకాల ఆవిష్కరణ రవీందభ్రారతి లో జరిగింది. ప్రొ. సూర్య ధనుంజయ్ సుధా భాస్కర్ పుస్తకాలను ఆవిష్కరించారు. డా. ఏనుగు నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.చింటపట్ల సుదర్శన్ కవి యాకూబ్ సీ ఎస్ రాంబాబు తంగిరాల చక్రవర్తి అతిధులుగా పాల్గొన్నారు.ఆర్. వాసు మోహన కృాఎష్ణ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై జలమండలి జిఎం రామకృష్ణకు వినతి



కార్పొరేటర్ శ్రీమతి మహాలక్ష్మి రామన్ గౌడ్ నారాయణగూడ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ రామ కృాఎష్ణ , డీజీఎం సన్యాసిరావు నీ కలిసి పెండింగ్ లో ఉన్న అభివృాఎద్ధి పనులపై వినతి పత్రం అందజేశారు. శుక్రవారం హిమాయత్ నగర్ డివిజన్ లో పరిష్కారం కాకుండా గత కొన్ని నెలలుగా తిష్టవేసి ఉన్న డ్రైనేజీ మరియు తాగునీటి సమస్యల ను వివరించారు.కింగ్ కోటి ఆసుపత్రి ఎదురుగా పొంగిపొర్లుతున్న డ్రైనేజ్ సమస్య, తనిష్క్ ఎదురుగా మరియు హిమాయత్ నగర్ వై జంక్షన్ లో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. విటల్వాడీలోని దుర్గా ఐస్క్రీమ్ ప్రాంతంలో సాంక్షన్ అయిన రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని మరియు స్ట్రీట్ నెంబర్ 9 లో వాటర్ వర్క్స్ పని పూర్తి చేస్తే, మున్సిపల్ వారు రోడ్డు వేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. డివిజన్లో అసంపూర్తిగా ఉన్న అభివృాఎద్ధి పనులను వెంటనే పూర్తి చేస్తానని జిఎం హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జి.రామన్ గౌడ్ , పడాల శ్రీనివాస్, మహేష్ కుమార్, బొంగోని శ్రీనివాస్, అనిష్, అభిషేక్, హితేష్ , జగదీష్ , అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## నగర శివారు ప్రాంతాల్లో లైసెన్స్ లేకుండా నడుపుతున్న కంపెనీలను తనిఖీ చేసిన డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు ఈనెల 4వ,5వ తేదిల్లో హైదరాబాద్ నగరంలోని శివారు ప్రాంతాల్లోగల బొంతపల్లి గ్రామంలో రక్షిత్ డ్రగ్స్ కంపెనీలో లైసెన్స్ లేకుండ నడుపుతున్న కంపెనీలను ఆకస్మికంగా దాడులు నిర్వహించి, తయారి కంపెనీలను తనిఖీ చేశారు. ఈ దాడిలో సుమారు రూ.50.25 లక్షల విలువైన డ్రగ్స్ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని డైరెక్టర్ జనరల్ వి.బి. కమలాసన్రెడ్డి తెలిపారు. ఈ దాడిలో అసిస్టెంట్ డైరెక్టర పి. రాము,డ్రగ్స్ ఇన్స్పెక్టర్స్ జి. శ్రీకాంత్,కె. ఆన్వేష్, సిహెచ్.కార్తీక్ శివ,చైతన్య, ఎ.ఎన్. క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిలపల్లిలో ఇంటింటికి అయోధ్య శ్రీరాముని అక్షింతల పంపిణీ



. పెద్ద శంకరంపేట్ సూర్యన్యూస్: పెద్ద శంకరంపేట మండల పరిధిలోని చిలపల్లిలో శుక్రవారం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర బాధ్యులు ఇంటింటికి అయోధ్య శ్రీరాముని అక్షింతలను పంపిణీ చేశారు.. హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు భజనలు కీర్తనలు పాడుతూ ఇంటింటికి తిరిగి అయోధ్య రాముని అక్షింతలతో పాటు.. భవ్య రామ మందిర నిర్మాణ నమూనా చిత్రపటం.. కరపత్రాన్ని అందజేశారు.. శనివారం మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లో రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి శ్రీరాముని అక్షింతలు పంపిణీ చేయనున్నట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర బాధ్యులు సీతారామారావు రవి వర్మ వీరప్ప సతీష్ గౌడ్ లు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో భక్తులు రాయిని రాములు.. సాయి రెడ్డి. విట్టల్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన

## – కోహెడ ఎంపీపీ కొక్కులకీర్తి సురేష్



కోహెడ మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని రామాలయం టెంపుల్ ఆవరణలోనూతన సంవత్సరం పురస్కరించుకొని కోహెడ మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని పద్మశాలి కుల బంధువులతో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఎంపీపీ కీర్తి సురేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ మాట్లాడుతూ పద్మశాలీల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని పద్మశాలీలు ఐక్యంగా హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోరింటాల లక్ష్మణ్ ఉపాధ్యక్షులు వేణుగోపాల్ పాముసత్తయ్య పద్మశాలి సంఘం కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం కోల్పోగానే మతి భ్రమించి మాట్లాడుతున్న కేటీఆర్

## – యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్




గజ్వేల్, మేజర్ న్యూస్; రాచరిక పాలనను కొనసాగించి తెలంగాణకు యువరాజుల వ్యవహరించిన కేటీఆర్ అధికారం కోల్పోగానే మతి భ్రమించి మాట్లాడుతున్నాడని యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ వాఖ్యానించారు. బీఆర్ఎస్ కి ప్రజలు తగిన బుద్ధి చెప్పిన తరువాత కూడా తన రాచరికతత్వం ఇంకా కొనసాగిస్తూ నెలరోజుల పాలనపై పుస్తకం విడుదల చేయడమే దెయ్యాలు వేదాలు పలికినట్టు ఉన్నదని మండిపడ్డారు. గత పది సంవత్సరాల కాలంలో వాళ్ళు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని 420 గాళ్లు ఈరోజు 35 రోజుల కాంగ్రెస్ హామీల గురించి మాట్లాడటం చూస్తుంటే అధికార వ్యామోహం చాలా స్పష్టంగా కనబడుతుందన్నారు. ప్రజలకు ఎవరు ఏందో తెలుసని, 35 రోజులలోనే ప్రజాపాలనందించిన ఘనత ఎవరిదో ప్రజలకు తెలుసని, ప్రశ్నిస్తే గొంతు నొక్కిన వాళ్ళు ఈరోజు మాట్లాడడం చూస్తుంటే జాలి వేస్తుందన్నారు. దళితులకు ముఖ్యమంత్రి అంటిరి, దళితులకు మూడు ఎకరాల భూమి అంటిరి, గిరిజన, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్, ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ మొదలు వాటిపై ఆత్మ విమర్శ చేసుకోవాలని సలహా ఇచ్చారు. ఇప్పటికైనా తమ పద్ధతి మార్చుకోకపోతే రాబోయే ఎంపీ ఎన్నికలలో ప్రజలు మీ పార్టీని భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్దార్ ఖాన్ తో పాటు కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి అజ్గర్, యూత్ కాంగ్రెస్ నాయకులు కోడకండ్ల బాలు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ఆదర్శ ఆస్పత్రి జెర్సీల అందజేత




బెజ్జంకి, సూర్యన్యూస్: మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆదర్శ ఆసుపత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో ఏకరూప జెర్సీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆదర్శ ఆసుపత్రి ఆర్థోపెడిక్ వైద్యుడు మామిడాల అనిల్ కుమార్ మాట్లాడారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఆదర్శంగా నిలువాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య, ఏఎంసీ డైరెక్టర్ మిట్టపల్లి చెన్నారెడ్డి, రమేశ్, జే రుపోతుల మధు, క్రీడాకారులు తదితరులు హజరయ్యారు.

# టేక్మాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ధనంజయ



టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్ : టేక్మాల్ మండల నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా కుమ్మరి ధనంజయను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ గౌరవాధ్యక్షునిగా కొండ రమేష్, ఉపాధ్యక్షులుగా కుమ్మరి నాగరాజు, పులి రాజేష్, ప్రధాన కార్యదర్శిగా బీరప్ప, కార్యదర్శిగా కుమార్, బి నర్సింలు, ముఖ్య సలహాదారులుగా పులిసత్యం, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, నరేందర్, కోశాధికారిగా టి.నర్సింలు, సభ్యులుగా రాజు, నవీన్, సుధాకర్, వసంత్, నాగరాజు, రాజు, సాయిబాబా, రవీందర్, యేసు, శ్రీనివాస్,రాజేష్, రామకృష్ణ, ఆసీఫ్ లను ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా టేక్మాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కుమ్మరి ధనంజయ మాట్లాడుతూ.. మండల విలేకరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అక్రెడిషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు వంటి సమస్యలపై అధికారులతో చర్చిస్తూ పరిష్కరింప చేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన తోటి జర్నలిస్టులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభినందనలు తెలిపిన నాయకులకు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రిని కలిసిన టేక్మాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ధనంజయ



టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్ : నూతనంగా ఎన్నికైన టేక్మాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుమ్మరి ధనంజయ శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిశారు. అధ్యక్షులు ధనంజయ మంత్రిని శాలువాతో సన్మానించగా, మంత్రి ధనంజయను సన్మానించి అభినందించారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ , మండల కో ఆప్షన్ సభ్యులు మజ్జహార్, టేక్మాల్ మండల నూతన ప్రెస్ క్లబ్ బృందం ఉన్నారు.

# నేడు మునిపల్లిలో ప్రజాపాలన

మునిపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమం ఈ నెల 06వ తేదీ (శనివారం) నాడు మండల కేంద్రమైన మునిపల్లిలో ప్రజాలన కార్యక్రమం ఉందని, ఇందుకు ప్రజలందరు ప్రజాలన కార్యక్రమంలో పాల్గొని సక్సెస్ చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు నరేందర్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ప్రజాపాలన నిర్వహించే ముందు రోజు శుక్రవారం నాడు దరఖాస్తు ఫారాలను నింపించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలందరు సహకరించాలని కోరారు.